మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 5.10.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+12 Pages: 10 + 12 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 101 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

## లడ్డూ వివాదంపై స్వతంత్ర సిట్



- ఐదుగురు సభ్యులతో ప్రత్యేక దర్యాప్తు బృందం
- సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరగాలి
- సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

› 8

## 36 మంది నక్సల్స్ మృతి!



- ఛత్తీస్‌గఢ్‌లో భీకర ఎన్‌కౌంటర్
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- మృతులు పీఎల్‌జీఏ 5, 6 సభ్యులు
- ఈ ఏడాది ఇప్పటివరకు 185 మంది నక్సల్స్ మృతి

› 8

హై హై నాయకా!

## పెద్దోళ్ల సవాల్..



# పేదోళ్ల ఇండ్లు ఢమాల్



- ఫాంహౌస్‌లు అక్రమమంటూ పదేపదే ప్రకటిస్తున్న సీఎం రేవంత్
- అక్రమమైతే కూల్చేయండంటున్న పొంగులేటి, పట్నం, కేవీపీ
- ఇప్పటిదాకా పెద్దోళ్ల ఫాంహౌస్‌ల వైపు కన్నెత్తి చూడని హైడ్రా
- సీఎం అన్న తిరుపతిరెడ్డి ఇంటిపైనా స్టే తెచ్చుకునే దాకా గడువు
- ఎలాంటి నోటీసులు లేకుండానే సామాన్యుడి ఇండ్లు నేలమట్టం

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, అక్టోబర్ 4 (నమస్తే తెలంగాణ): 'నేను కొట్టినట్టు చేస్త... నువ్వు ఏడ్చినట్టు చెయ్యి' అంటూ కాంగ్రెస్ సర్కారులోని పెద్దలు పరస్పరం ఆడుతున్న 'హైడ్రా'మా ఇది! హైడ్రా తెరపైకి వచ్చింది మొదలు.. పెద్దోళ్లు సవాళ్లు విసురుతూనే ఉన్నారు. బడాబాబుల చెరువుల కబ్జా బాగోతాలు బయటికి వస్తూనే ఉన్నాయి. కానీ ఏ ఒక్క వ్యవస్థ కూడా బుల్డోజర్లు తీసుకున్నది లేదు. వాటిని కూల్చింది లేదు. కానీ, మరోవైపు ఏకంగా 21 చోట్ల సుమారు 127 నిర్మాణాలను హైడ్రా నేలమట్టం చేసింది. ఇందులో సినీనటుడు నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్, కేంద్ర మాజీ మంత్రి పల్లంరాజు సోదరుడి

› 2వ పేజీలో



## కబ్జాదారులం కాదు..

# యజమానులం

- దశాబ్దాల నుంచి ఇక్కడే నివసిస్తున్నం
- పైసా పైసా కూడబెట్టి స్థలం కొనుక్కున్నం
- ఒళ్లు హూనం చేసుకొని ఇల్లు కట్టుకున్నం
- అనుమతులన్నీ ఇచ్చి కూలుస్తమంటరా ?
- మూసీ భూబాధితుల తీవ్ర ఆవేదన

ఎల్బీనగర్, అక్టోబర్ 4: ఒక పూట తిని.. రెండు పూటలు పస్తులుండి పైసా పైసా కూటబెట్టుకున్నం.. సొంతిల్లు ఉండాలని కాయకష్టం చేసినం.. ఇంటి కలను నిజం చేసుకునేందుకు స్థలాలు కొని ఇండ్లు కట్టుకున్నం.. సర్కారీ ఆఫీసుల చుట్టూ తిరిగి అన్ని అనుమతులు తీసుకున్నం.. అలాంటిది ఇప్పుడొచ్చి ఇంటిని కూల్చివేస్తామంటే

› 2వ పేజీలో

# 225 ఎకరాల 'రాజీ'కీయం!

- సుల్తాన్‌పల్లి జాగీర్దారీ భూములపై రేవంత్ సర్కారు మౌనం
- బీఆర్‌ఎస్ హయాంలోనే తీవ్రంగా యత్నించిన ప్రకాశ్‌గౌడ్
- సొంతపార్టీ ఎమ్మెల్యే అయినా రాజీపడని కేసీఆర్ ప్రభుత్వం
- అవి ప్రభుత్వ భూములేనని కోర్టుల్లో రెవెన్యూశాఖ అఫిడవిట్
- వాటి కోసమే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పార్టీ మారినట్టు ఆరోపణ
- గతంలో హైకోర్టు, తాజాగా రంగారెడ్డి కోర్టుల్లో రైతుల రాజీ
- సుప్రీంకు వెళ్లే అవకాశమున్నా సర్కారు ఉద్దేశపూర్వక మౌనం
- భూముల పరిరక్షణ దిశగా న్యాయపోరాటాన్ని మరిచిన సర్కార్!
- ధరణిలోనూ రికార్డులు మార్చేందుకు కదులుతున్న పావులు
- ప్రత్యక్షంగా వ్యవహారం నడుపుతున్న ఏపీ సీఎం బంధువు!

## 3,375 కోట్ల విలువైన సర్కారు భూములు ధారాదత్తమేనా?

పేదల ఇండ్లు కూల్చేసి, వారి వంద గజాల జాగనో.. బస్తీలను నేలమట్టం చేసి ఎకరం, అరెకరం భూమినో స్వాధీనం చేసుకుని ఏదో ఘనకార్యం చేసినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్నది. పేదల్ని బజారుపాల్జేసి ఎంత భూమిని కాపాడామో లెక్కలు వల్లిస్తున్నది. కానీ సుల్తాన్‌పల్లిలోని వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని, వందల ఎకరాలను కొందరు పెద్దలు స్వాహా చేస్తుంటే మాత్రం ఇదే సర్కారు కావాలనే మౌనాన్ని ఆశ్రయిస్తున్నది.కేసీఆర్ హయాంలో భూముల పరిరక్షణకు ప్రభుత్వం సుదీర్ఘ న్యాయపోరాటం చేసింది. అది మంచిరేవుల కావొచ్చు.. కోకాపేట కావొచ్చు.. పుప్పాలగూడ, కేపీహెచ్‌బీ కావొచ్చు. సర్కారీ స్థలాల పరిరక్షణే ప్రధానలక్ష్యంగా రెవెన్యూశాఖను పరుగెత్తించింది. సుప్రీంకోర్టు దాకా వెళ్లి దశాబ్దాల నాటి పెండింగ్ కేసులనూ కొలిక్కితెచ్చింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సర్కారీ భూముల పరిరక్షణను గాలికొదిలేసింది. న్యాయపోరాటం చేయాల్సిన సర్కారే.. తన 'సైలెన్స్'తో కొందరి స్వాహాపర్వానికి పరోక్షంగా సాయపడుతున్నది. ఎందుకంటే.. అవి 3,375 కోట్ల విలువైన భూములు! మొత్తం 225 ఎకరాలు! ఆ భూముల వెనుక కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యే ఉన్నారు! ఆయన వెనుక కాంగ్రెస్ ప్రభుత్వంలోని పలువురు పెద్దలు ఉన్నారు! ఈ వ్యవహారం వెనుక ఏపీ సీఎం చంద్రబాబు బంధువు ఉన్నారు!

› 5





